W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

5-5-2025





04

**ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..**

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్ గూడెం హైస్కూల్ నందు 2001 సంవత్సరం పూర్వ విద్యార్థుల- ఆత్మీయ సమ్మేళనం గా.ఘనంగా జరిగింది. ఆత్మీయ సమ్మేళనం లో విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యయులను సన్మానించారు. తదనంతరం విద్యార్థులు పాత జ్ఞాపకాలు నెవర్ వేసుకున్నారు అదేవిధంగా విద్యార్థులు ఆటపాటలతో అలరించారు.



02

## 128 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ

మధిర పట్టణంలోని వైయస్సార్ విగ్రహం సమీపంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదివారం భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర పట్టణంలో అండర్ డ్రైనేజ్ ఏర్పాటు కావాలన్నా ప్రజల చిరకాల కోరిక నెరవేర్చడానికి రూ.128 కోట్లు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.




06

## కమ్యూనిస్టు యోధుడు 'గురుప్రసాదరావు'కు ఘన వీడ్కోలు

- భారీగా తరలివచ్చిన సిపిఐ శ్రేణులు, అభిమానులు
- జనసందోహం నడుమ గురుప్రసాద్ అంతిమ యాత్ర
- వైద్యవిద్యార్థుల పరిశోధనకు భౌతికకాయాన్ని మెడికల్ కళాశాలకు అప్పగింత
- నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని, మంత్రి తుమ్మల
- ఉత్తమ కమ్యూనిస్టు, మానవతావాది గురుప్రసాద్: కూనంనేని
- అమరనేతల ఆశలకు అనుగుణంగా నడుచుకోవాలి : తుమ్మల

# ఉభయ జిల్లాల ప్రజావాణిని పార్లమెంట్‌లో వినిపిస్తున్నా

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



- స్థానిక, రాష్ట్రస్థాయి సమస్యలపై లోక్ సభలో 60సార్లు ప్రస్తావించా
- కొత్తగుడెం ఎయిర్ పోర్టు, ధంసలాపురం అండర్ పాస్ అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాను
- ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆస్పత్రి అభివృద్ధికి సహకరిస్తా..
- పులిగుండాల ఎకో టూరిజం పార్కు ఏర్పాటు కు కృషి చేశాం
- జర్నలిస్టులకు అండగా ఉంటానని అభయమిచ్చిన రామసహాయం
- ఖమ్మంలో పాత్రికేయుల ఆత్మీయ సమావేశం.. విజయవంతం

"ఉభయ జిల్లాల్లో విస్తరించి ఉన్న తన పార్ల మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ స్థాయి పాత్రికేయుల ఆత్మీయ సమావేశానికి హాజరై.. జర్నలిస్టులతో ఆత్మీయంగా మాట్లాడుతూ యోగక్షేమాలు తెలుసుకు న్నారు. వారితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

07

# పిడుగు పడి మహిళ మృతి

**ఎర్రుపాలెం, మహా:** మండల పరిధిలోని చెప్పకట్లపాలెం గ్రామంలో పిడుగుపాటుకు గురై ఒక మహిళ మృతి చెందింది. తలపురెడ్డి రాధమ్మ(58) పశువులను మేతకు తోలు కెళ్ళిన మహిళ పిడుగుపాటుకు గురై మహిళ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుము కున్నాయి.



# 128 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ

## భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి

**మందిర - మహా:** మధిర పట్టణంలోని వైయస్సార్ విగ్రహం సమీపంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదివారం భూమి పూజ నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర పట్టణంలో అండర్ డ్రైనేజ్ ఏర్పాటు కావాలన్నా ప్రజల చిరకాల కోరిక నెరవేర్చడానికి రూ.128 కోట్లు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. మధిర పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌళిక వసతులకు కల్పనకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని 128 కోట్లతో చేపట్టామని, వీటికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిధులు సమకురుస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో భాగంగా 99.56 కిలో మీటర్ల మేర సీవరేజ్ పైప్ లైన్, 6 వేల 638 గృహాలకు కనెక్షన్, 4 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. పాత డంపింగ్ యార్డ్ వద్ద రాయపట్నం రోడ్డులో 5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మడుపల్లిలో 0.9 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మధిర లేక్ వద్ద అంబర్ పేటలో 0.4 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, ఇల్లందులపాడు సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద 0.5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి నిర్మించడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మధిర పట్టణంలో మేజర్ స్టార్మ్ వాటర్ డ్రైన్, ఆర్.సి.సి రిటైనింగ్ వాల్, ఓ.సి. ఈ.ఎం.ఎస్ పరికరాల అమరిక పూర్తి చేస్తామని, ఈ పనులను రెండు సంవత్సరాల సమయంలో పూర్తి చేయడం జరుగుతుందని, పనులు పూర్తి చేసిన తర్వాత నిర్మాణ సంస్థ 5 సంవత్సరాల పాటు నిర్వహణ చేయాల్సి ఉంటుందని, మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యత ప్రమాణాలకు ఎక్కడ రాజీ లేకుండా చూడాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వల్ల పట్టణ వాసుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, సీజనల్ వ్యాధుల వ్యాప్తి తగ్గిపోతుందని, పట్టణంలో పారిశుధ్యం , గ్రీనరీ పెరిగేందుకు దోహదం అవుతుందని అన్నారు. మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం ఆర్డిఓ నరసింహారావు, డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, పట్టణ అధ్యక్షులు వెంకటరమణ గుప్తా, మునిసిపల్ కమీషనర్ సంపత్, మధిర తహసీల్దార్ రాంబాబు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన మండల నాయిబ్రహ్మణ సంఘ

**కూసుమంచి, మే 4, మహా:** కూసుమంచి మండలం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఓ నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించారు. కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన వేముల వినోద్ ఇటీవలే మృతి చెందగా, దశదినకర్మలకు కూసుమంచి మండలం నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అరకింట బియ్యం ఆర్థిక సహాయంగా ఇవ్వటం జరిగింది. వారి ఇంటికి వెళ్ళి సహాయం చేసి, వారి కుటుంబానికి అండగా ఉంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండలం అధ్యక్షులు ఆలేటి తిరపయ్య, కార్యదర్శి జూలూరి వీరస్వామి, మరియు జీళ్ళచెరువు గ్రామ అధ్యక్షులు వేముల యాదగిరి, అద్దంకి ప్రభాకర్, కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, గట్టుసింగారం గ్రామ శాఖ అధ్యక్షులు ఆలేటి వెంకన్న, ఉపాధ్యక్షులు ఆలేటి వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఆలేటి చిన్న రాము, కూసుమంచి పాలేరు షాప్ పర్పస్ సభ్యులు జంపాల మలుసూరు, ఆలేటి లోకేష్, ఆలేటి పుల్లారావు, ఇంకా తదితరులు పాల్గొన్నారు.





# తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ కలెక్టర్

**వైరా - మహా:** యాసంగి పంట కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తేమ శాతం రాగానే కొనుగోలు చేసి వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అధికారులకు సూచించారు. ఆదివారం అదనపు కలెక్టర్, వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, వైరా మార్కెట్ వ్యవసాయ యార్డ్ గోడౌన్ , వైరా ఎం.ఎల్.ఎస్ పాయింట్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం తేమ శాతం వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రికార్డు చేయాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని సెంటర్ నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం సత్వరమే మిల్లులకు తరలించేందుకు అవసరమైన మేర వాహనాల సంఖ్య పెంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రైస్ మిల్లులు కొనుగోలు కేంద్రాల వద్ద ఎక్కడా హమాలీల కొరత రాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ గోడౌన్ లో అందుబాటులో ఉన్న స్థలాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. వైరా ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద రికార్డులను పరిశీలిస్తూ రేషన్ షాపు, అంగన్ వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలకు సకాలంలో సన్న రకం రైస్ డెలివరీ చేయాలని సూచించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఆదేశాలపై ధాన్య రవాణా వేగవంతం

## ఎన్ఫోర్స్‌మెంట్ టీం, డీసీఎస్ఓ సమన్వయంతో నిర్ణయాత్మక చర్యలు



**ఖమ్మం - మహా:** జిల్లా కలెక్టర్ , పౌర సరఫరాల శాఖ అధికారి ఖమ్మం ఆదేశాల మేరకు, ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ధాన్య రవాణా ప్రక్రియను సమర్థవంతంగా, వేగంగా అమలు చేయడానికి ప్రత్యేక చర్యలు చేపట్టబడ్డాయి. జిల్లా ఎన్ఫోర్స్‌మెంట్ టీం , డిప్యూటీ సివిల్ సప్లై ఆఫీసర్ (డీసీఎస్ఓ) సమన్వయంతో వేర్వేరు మండలాల పరిధిలో కార్యాచరణ చేపట్టారు. జిల్లాలోని నేలకొండపల్లి, ముదిగొండ, కూసుమంచి, కొనిజర్ల, సత్తుపల్లి, వైరా, తల్లాడ తదితర ప్రాంతాల్లో ఉన్న పర్చేజ్ సెంటర్లలో ధాన్యం సేకరణను పర్యవేక్షించారు. ఇప్పటికే కాటా వేసి సిద్ధంగా ఉంచిన ధాన్యాన్ని లారీ కాంట్రాక్టర్లతో చర్చించి తక్షణమే హనుమకొండలో ఉన్న మిల్లులకు రవాణా చేయడం జరిగింది. అదేవిధంగా, మిల్లుల్లో నిల్వగా ఉన్న ధాన్య లారీలను వేగంగా అన్‌లోడ్ చేయడానికి మిల్లు యజమానులతో సంప్రదించి, అవసరమైన చర్యలు చేపట్టారు. ఎన్ఫోర్స్‌మెంట్ టీం సభ్యులు తమ తమ నియోజకవర్గాలలో ప్రత్యక్ష పర్యవేక్షణ చేపట్టి, రవాణా ప్రక్రియను సమర్థంగా ముందుకు నడిపించారు. ఇప్పటివరకు ఖమ్మం జిల్లాలో మొత్తం 1,11,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించబడినట్లు అధికారిక సమాచారం. అందులో 2,100 మెట్రిక్ టన్నుల ధాన్యం హనుమకొండలోని మిల్లులకు విజయవంతంగా తరలించబడింది. ఈ నేపథ్యంలో నెలకొన్న అకాల వర్షాల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, పర్చేజ్ సెంటర్ల ఇన్‌చార్జ్‌లకు తగిన జాగ్రత్తలు పాటించాలన్న సూచనలు అందజేయబడ్డాయి. ధాన్యం తడవకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు.

# రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ హామీ నెరవేర్చాలి

**ఖమ్మం మే 4, మహా:** రాష్ట్రంలో యాదవులకు గొర్రెల పంపిణీ పథకం కింద మనిషికి రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాలని తెలంగాణ యాదవ్ మహాసభ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ డిమాండ్ చేశారు. ఖమ్మంలో టీటీడీసీ భవనంలో ఆ సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా కమిటీ తో పాటు వివిధ రంగాల కమిటీలు నియామకం చేశారు. తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షునిగా కోడి లింగయ్య, ప్రధాన కార్యదర్శిగా గుమ్మా రోశయ్య ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా భారీ మల్సూర్ యాదవులను, మహిళా విభాగం అధ్యక్షురాలుగా చిత్తారు ఇందుమతి యాదవ్, యువజన విభాగం అధ్యక్షులుగా జడ మల్లేష్ యాదవ్, విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులుగా చెక్కిలాల మోహన్ రావు యాదవ్, ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులుగా అలా ప్రసాద్ యాదవ్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా చావలి నాగరాజు యాదవ్, వ్యాపార వర్గం జిల్లా అధ్యక్షులుగా చిలకల ఆదినారాయణ కార్యదర్శిగా పాపారావు తో పాటుగా జిల్లా కార్యవర్గాన్ని 35 మంది తోటి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. దీంతోపాటు రాష్ట్ర కమిటీ లోకి ఖమ్మం జిల్లా నుండి అయిదుగురిని నామినేట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మేకల సుగుణ రావు యాదవ్, మాజీ కార్పొరేటర్ పగడాల నాగరాజు యాదవ్, ముక్కాల కమల యాదవ్, జంగా సత్యనారాయణ యాదవ్ కర్రీ వెంకటేశ్వర్లుయాదవ్, సారిక రాము, యాదవ్ దాసరి, వెంకన్న యాదవ్ ,బట్టు షరాబంద్ యాదవ్, ఎర్రబోయిన గోవిందరావు యాదవ్, గోసు వీరభద్రం యాదవ్, తదితరులు ,పాల్గొన్నారు.



# ఎంపీ వద్దిరాజు ఓబీసీ డిమాండ్



**ఖమ్మం - మహా:** అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి, అణిచివేతకు గురవుతున్న ఓబీసీలకు చట్టసభలలో రిజర్వేషన్స్ కల్పించే సమయం ఆసన్నమైందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. దేశవ్యాప్తంగా జనాభా లెక్కలతో పాటుగా కులగణనను కూడా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని తమ బీఆర్ఎస్ స్వాగతిస్తున్నదని చెప్పారు. కులగణనతో మాత్రమే సరిపెట్టకుండా,వాటి జనసంఖ్య దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్స్ కూడా అమలుపర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఓబీసీ వర్గానికి చెందిన ప్రధాని నరేంద్రమోడీ రిజర్వేషన్స్ ప్రవేశపెట్టి అమలుపర్చడానికి ఈ కులగణన దోహద పడుతుందని, అందుకు ఇది సరైన సమయమని ఎంపీ వద్దిరాజు అభిప్రాయపడ్డారు.హైదరాబాద్ గచ్చిబౌలి యశోదా ఆస్పత్రి యాజమాన్యం ఆదివారం ఏర్పాటు చేసిన కాపు ఆత్మీయ సమ్మేళనానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జరిపించిన సర్వేలో బాగా తొండి (తప్పులు) జరిగిందని మున్నూరుకాపు,ఇతర బీసీ కులాల జనాభాను 50లక్షల వరకు తక్కువ చేసి చూపడం జరిగిందని, దీనిని తాము తీవ్రంగా ఖండించడం జరిగిందన్నారు.పవన్ కళ్యాణ్ సినిమా రంగంతో పాటుగా రాజకీయంగా కూడా బాగా ఎదగడం సంతోషకరమన్నారు. ప్రాంతాలు వేరైనా కూడా కాపు,తెలగ, తూర్పు కాపు,బలిజ, ఒంటరి, మున్నూరుకాపులంతా ఒక్కటేనని, మనమందరం ఇదేవిధంగా సంఘ టితంగా ముందుకు సాగితే ఇరు తెలుగు రాష్ట్రాలలో రాజకీయంగా మరింత బలపడొచ్చని ఎంపీ వద్దిరాజు చెప్పారు.మన సామాజిక వర్గానికి చెందిన వివిధ పేర్లతో పిలువబడుతున్న వారు పలు రాష్ట్రాలలో కూడా గణనీయమైన సంఖ్యలో ఉన్నారని,పార్లమెంట్ సభ్యులలో సుమారు 200 వరకు ఉండొచ్చని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి రాంమోహన్ రావు తదితర కాపు ప్రముఖులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసి కోరడంతో ఈ పక్కనే ఉన్న విలువైన 7 ఎకరాలను కేటాయించడాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. కాపు, మున్నూరుకాపు, తెలగ, తూర్పు కాపు, బలిజ,ఒంటరి కులాల వారికి 6,000 రాయితీ కార్డులను యశోదా ఆస్పత్రి యాజమాన్యం అందిస్తుండడం అభినందనీ యమన్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఛైర్మన్ రవీందర్ రావు ఎంపీ వద్దిరాజును శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు.ఈ సమ్మేళనంలో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటకలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద అంతానికి యుద్ధం పరిష్కారం కాదు

### సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్

**ఖమ్మం - మహా:** దేశంలో రోజురోజుకీ పెరుగుతున్న ఉగ్రవాదన్ని అణచటానికి యుద్ధం ఏకైక మార్గం కాదని సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు అన్నారు ఆదివారం నాడు కైకొండాయిగూడెంలో జరిగిన ఖమ్మం డివిజన్ రాజకీయ తరగతులను ఆయన ప్రారంభిస్తూ మాట్లాడారు ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదం అన్ని దేశాలకు ఆటంకంగా ఉండిందని సామ్రాజ్యవాద దేశాల ప్రయోజనాల కోసమే ఉగ్రవాదాన్ని అనేక దేశాలు పెంచి పోషించాయని ఉగ్రవాదాన్ని పెంచి పోషించిన ప్రతి దేశం నేడు మూల్యం చెల్లిస్తున్నాయని అన్నారు ఉగ్రవాదానికి మతం ఉండదని అన్ని మత ఉగ్రవాతాలు ప్రజలను హింసిస్తున్నాయని ఆయన అన్నారు.ఉగ్రవాదాన్ని బలపరుస్తున్న దేశాలనీ అంతర్జాతీయ వేదికల మీద ఎండకట్టించాలని ఆయన పిలుపునిచ్చారు భారత రాజ్యాంగం దేశ ప్రజలకు ఇచ్చిన లౌకికవాదాన్ని ఇవాళ పాలకులు తుంగలో తొక్కుతున్నారన్నారు. రాజ్యాంగంలో లౌకికవాద ఆత్మను చంపి వేస్తున్నారని లౌకికవాద న్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారతీయ పౌరులపై ఉందన్నారు. వాట్సప్ యూనివర్సిటీలు తప్పుడు చరిత్రను ప్రజలకు బోధిస్తున్నాయని ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత లౌకికవాద కమ్యూనిస్టులపై ఉందన్నారు అకాల వర్షానికి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన పిలుపునిచ్చారు అనంతరం ఈ తరగతులలో వ్యవసాయ రంగం పెట్టుబడిదారీ విధానం అనే అంశంపై గుర్రం అచ్చయ్య, పాసిజం అనే అంశాన్ని సి వై పుల్లయ్య కులం మతం దాని పెడదోరణలు అనే అంశాన్ని కోలేటి నాగేశ్వరరావు పార్టీ నిర్మాణం అనే అంశాన్ని ఆవుల అశోక్ బోధించారు. డివిజన్ కార్యదర్శి ఝాన్సీ ప్రిన్సిపాల్ గా వ్యవహరించగా అధ్యక్ష వర్గంగా కే శ్రీను మంగతాయి శోభ శిరోమణి వ్యవహరించారు ఈ కార్యక్రమానికి నాయకులు కే శ్రీను కే లక్ష్మణ్ సత్తిరెడ్డి రమేష్ తదితరులు సత్తార్ రమేష్ కే శ్రీను లెనిన్ వెంకటేష్ పాల్గొన్నారు




# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

**కూసుమంచి, మే 4, మహా:** ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్ గూడెం హైస్కూల్ నందు 2001 సంవత్సరం పూర్వ విద్యార్థుల- ఆత్మీయ సమ్మేళనం గా.ఘనంగా జరిగింది. ఆత్మీయ సమ్మేళనం లో విద్యాబుద్దులు నేర్పించిన ఉపాధ్యయు లను సన్మానించారు. తదనంతరం విద్యార్థులు పాత జ్ఞాపకాలు నెవర్ వేసుకున్నారు అదేవిధంగా విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. చదివిన స్కూలుకు కొంత డొనేషన్ చేశారు. ఆత్మీయ సమ్మేళనంలో తీర్మానం చేసుకున్నారు. ప్రతి విద్యార్థి ప్రతి నెల కొంత మనీ అందించాలని, వారి ఆరోగ్యరిత్యా ప్రాబ్లం ఉన్నవారికి ఇచ్చే విధంగా తీర్మానం చేసుకున్నారు. ప్రతి ఇయర్ కూడ కలిసే విధంగా ఉండాలని అనుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయాలు పిచ్చయ్య, జయప్రద,దుర్గరావు వెంకటాప్పారావు, విద్యార్థి విద్యార్థులు హైమావతి, అలివేలు, సుధా, జన్నకి, శ్యామల, రాము, శ్రీధర్, అనిల్, ఆదినారాయణ, వీరబాబు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# అర్హత లేని వైద్యులపై అధికారులు దృష్టి పెట్టాలి

## రోగుల ప్రాణాలతో చెలగాటమాడే ఆసుపత్రులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలి

### సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు కల్పన

**మహా భద్రాచలం:** కాలం చెల్లిన మందులు, అర్హత లేని డాక్టర్లు, వసతులు లేని ఆసుపత్రులలో వైద్యం పేరుతో రోగుల ప్రాణాలు తీస్తున్న హాస్పిటల్స్ పై ప్రభుత్వం నిఘా పెట్టాలని, డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకురాలు కల్పన డిమాండ్ చేశారు. సత్తుపల్లిలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో పాముర్తి జోత్స్నా అనే వివాహిత ఆపరేషన్ అనంతరం మరణించిందని,జిల్లా వైద్యాధికారి డాక్టర్ సీతారాం హాస్పిటల్ సందర్శించి పరిశీలించగా కాలం తీరిన మందులు వాడినట్లు, అర్హత లేని ఎంబిబిఎస్ డాక్టర్ సరికొండ హర్షిత్ ఆపరేషన్ చేసారని, సరైన వసతులు లేవని డి ఎం అండ్ హెచ్ ఓ తెలిపారని గుర్తు చేశారు. ఇటువంటి ఆసుపత్రులు, వైద్యులు జిల్లా వ్యాప్తంగా ఉన్నాయని, ప్రభుత్వం అటువంటి ఆసుపత్రుల అనుమతి రద్దు చేసి, రోగుల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేసారు.



# ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలి

## సిపియం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం

**ఖమ్మం, మే 4, మహా:** ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేసి, మావోయిస్టుల పేరు మీద ఆదివాసీలపై జరుపుతున్న అమానుష దాడులను ఆపివేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత సంవత్సర కాలం నుండి ఆపరేషన్ కగార్ పేరు మీద మావోయిస్టులను అంతం చేస్తామంటూ బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలపై దాడులు చేస్తోందని ఆయన విమర్శించారు. శాంతి చర్చలకు సిద్ధమంటూ మావోయిస్టుల నుంచి రెండుసార్లు ప్రతిపాదనలు వచ్చినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా అణిచివేత చర్యలకు పాల్పడటం దారుణమని ఆయన విమర్శించారు. పౌర సమాజంలోని అనేకమంది మేధావులు , పౌరహక్కుల నేతలు శాంతి చర్చలకు తాము ఇరువైపుల మధ్య మధ్యవర్తులుగా వ్యవహరిస్తామని కోరినా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం సరైనది కాదని పేర్కొన్నారు. అనేక రాష్ట్రాలలోని ప్రతిపక్ష పార్టీలు సైతం శాంతి చర్చలకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడాన్ని ఆయన తప్పుపట్టారు. వేల మంది పారా మిలటరీ బలగాలను కర్రెగుట్టల చుట్టూ మోహరించి, ఆదివాసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ




మావోయిస్టులను అంతం చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటనలు చేయడం ఫాసిస్టు ధోరణికి నిదర్శనమని ఆయన విమర్శించారు. మధ్య భారత దేశంలోని అడవులలో ఉన్న అపారమైన సహజ వనరులను, విలువైన ఖనిజాలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ ఆపరేషన్ కగార్ కార్యక్రమాన్ని ఎంచుకుందని ఆయన విమర్శించారు. అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను, మావోయిస్టుల పేరు మీద ఆదివాసీల మీద తీవ్రమైన అణచివేత చర్యలకు తెగబడుతూ చివరికి హత్యలు చేస్తోందని ఆయన ఘాటుగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా రక్తపాతాన్ని ఆపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలకు సిద్ధమవ్వాలని ఆయన కోరారు. అందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కోరారు. అలా జరగకపోతే తాము దేశంలోని ప్రజాస్వామిక శక్తులను, వామపక్ష ప్రతిపక్ష పార్టీలను, ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్,సీనియర్ నాయకులు యం.సుబ్బారావు, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, షేక్ బషీరుద్దీన్, పిన్నింటి రమ్య, నాయకులు ఆర్.ప్రకాష్ ,టీ ఎల్ నరసయ్య, డా.భారవి, బోడపట్ల రవీందర్, యమ్ డి రఫీ, మల్లెంపాటి వీరభద్రం,ప్రవీణ్,విప్లవ్ కుమార్,నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందించిన సురేష్



**కూసుమంచి, మే 4,మహా:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సురేష్ నాయక్ అర్థిక సహాయాన్ని అందించారు. ఇటీవలే కొద్ది రోజుల క్రితం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన వేముల వినోద్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. అత్యంత నిరుపేద కుటుంబం కావడంతో జీళ్ళచెరువు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య కోరిక మేరకు అంత్యక్రియలు నిమిత్తం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ స్పందించి క్వింటా బియ్యం, కొంత అర్థిక సహాయం చేశారు. ముందుగా వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందించారు. వారికి మనోధైర్యం కల్పించి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంద్ర అంజయ్య,పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,కూసుమంచి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, జిల్లా నాయకులు పంజాల రాజేష్,కళ్లెం.శేష్ రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, గ్రామస్థులు వేముల యాదగిరి, అద్దంకి ప్రభాకర్, మాదారపు వీరబాబు, మామిళ్ళపల్లి రామాచారి, వల్లెపు సంగయ్య, కుమ్మరికుంట్ల గురవయ్య, యలమంచి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బ్రాహ్మణ సామూహిక ఉపనయనాలు

**మహా భద్రాచలం:** బ్రాహ్మణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్, బ్రాహ్మణ సంఘాల వేదిక ఆధ్వర్యంలో దివ్య క్షేత్రం భద్రాచలం శృంగేరి మహాసంస్థానం అంబా సత్రంలో ఆదివారం ఉదయం బ్రాహ్మణ సామూహిక ఉచిత ఉపనయన ములుబ్రాహ్మణ సంఘాల వారుఘనంగా నిర్వహించారు. వటువులకు ఉపనయన సుముహూర్తం పురోహితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. యజ్ఞోపవీత ధారణ చేసుకున్న18 మంది వటువులకు గాయత్రీ మంత్రం, బ్రహ్మోపదేశం పౌరోహితులు ఉపదేశించారు. యామి జాల శశికాంత్ శర్మ వశిష్టునిగా



వ్యవహరించి ఉపనయన కార్యక్రమాన్ని జరిపారు. ఉపనయన నిర్వాహకులు హరి. రాంప్రసాద్, మోహన్ శర్మ, పలివెల. సాంబశివరావు, పీవీ నరసింహారావు, కృష్ణమూర్తి, రామాచార్యులు, గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజ్జల రవికుమార్, అంబాసత్రం పాఠశాల ఉపాధ్యాయులు శివాజీ శర్మ, పాఠశాల విద్యార్థులు, ఉపనయనం చేసుకున్న వటువుల తల్లితండ్రులు, బంధువులు ఉపనయన వటువులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆదివారం సాయంత్రం బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక కూడా నిర్వహించారు.

# గంగమ్మ తల్లి గుడికి రెండు లక్షల విరాళం

**నేలకొండపల్లి, మే 4 మహా:** బిమండల పరిధిలోని గువ్వల గూడెం గ్రామంలో ఉన్న గంగమ్మ తల్లి గుడికి రెండు లక్షల విరాళాన్ని గోకినేపల్లి గ్రామానికి చెందిన పాశం వీరయ్య ఆదిలక్ష్మి జ్ఞాపకార్ధకంగా వారి కుటుంబ సభ్యులు వెంకటలక్ష్మి ,ఇందిర, ధనియాకుల ప్రభాకర్,పాశం శ్రీను



రెండు లక్షల రూపాయలను దేవాలయం అభివృద్ధికి విరాళంగా గుడి చైర్మన్. లిక్కి వీరబాబు, ఎర్రయ్య కమిటీ సభ్యులకి అందజేశారు. ఈ సందర్భంగా కుమార్తెలు వెంకటలక్ష్మి , ఇందిర మాట్లాడుతూ దేవాలయానికి వచ్చే భక్తులకు ఇటువంటి ఇబ్బందులు లేకుండా సకల సౌకర్యాలతో గుడి నిర్మాణం జరుగుతుందని అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు గుడికి విరాళం అందించేందుకు ముందుకు రావాలని మా వంతు సహాయంగా చేస్తున్నామని చెప్పారు. పాశం శ్రీను. ధనియాకుల ప్రభాకర్ . కనకం వెంకటేష్ . సారంగి.సతీష్. భూక్య భాస్కర్. గుంజులూరి నరేష్ పాల్గొన్నారు.



# కమ్యూనిస్టు యోధుడు 'గురుప్రసాదరావు'కు ఘన వీడ్కోలు

- భారీగా తరలివచ్చిన సిపిఐ శ్రేణులు, అభిమానులు
- జనసందోహం నడుమ గురుప్రసాద్ అంతిమ యాత్ర
- వైద్యవిద్యార్థుల పరిశోధనకు భౌతికకాయాన్ని మెడికల్ కళాశాలకు అప్పగింత
- నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని, మంత్రి తుమ్మల
- ఉత్తమ కమ్యూనిస్టు, మానవతావాది గురుప్రసాద్ : కూనంనేని
- అమరనేతల ఆశలకు అనుగుణంగా నడుచుకోవాలి : తుమ్మల

**భద్రాద్రి కొత్తగూడెం, మే 04 (మహా ):** సిపిఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు యోధులు, కొత్తగూడెం ప్రాంతానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఆళ్ల గురుప్రసాద రావుకు సిపిఐ, ప్రజాసంఘాల శ్రేణులు, అభిమానులు, న్యాయవాదులు ఘన వీడ్కోలు పలికారు. 93 సంవత్సరాల వయసు గల గురుప్రసాద్ వృద్ధాప్యంతో బాధపడుతూ, విశాఖపట్నంలోని తన బంధువుల గృహంలో మృతి చెందగా అయన భౌతికకాయాన్ని ఆదివారం పార్టీ శ్రేణులు, ప్రజల సందర్శనార్ధం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'కు తరలించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్యవర్గ సభ్యులు బి అయోధ్యతోపాటు పలువురు ప్రముఖులు మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వై ఉదయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో కూనంనేని మాట్లాడారు. గురుప్రసాద రావు ఉత్తమ కమ్యూనిస్టు అని, తన తుది శ్వాస వరకు ప్రజా సేవకే అంకితమయ్యారని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించారని, ఈ ప్రాంతంలో పార్టీ నిర్మాణం, విస్తరణకు శక్తివంచన లేకుండా కృషి చేశారని, అనేక మందిని నాయకులుగా తీర్చిదిద్ది కమ్యూనిస్టు పార్టీకి అందించారన్నారు. న్యాయవాదిగా పేదలపక్షం వహించాడని, మానవతా వాదిగా నిస్వార్ధంగా పేదవర్గాల సేవలందించాడని, అయన మృతి కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ, ఉమ్మడి జిల్లాలో కొత్తగూడెం, పరిసర మండలాల్లో రాజాకీయాలను ప్రభావితం చేసిన వ్యక్తి గురుప్రసాద్ అని, ప్రజాఉద్యమాలతో కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్టను, జిల్లా ప్రతిష్టను పెంచిన వ్యక్తి గురుప్రసాద్ అని, ఎలాంటి పదవులను ఆశించకుండా కమ్యూనిస్టు పార్టీ విస్తరణకు కృషి చేశారని, అయన మృతి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలను తీరని లోటని, అమర నేతల ఆశయాల సాధన దిశగా ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు. అనంతరం శేషగిరిభవన్ నుంచి కొత్తగూడెం వైద్య కళాశాల వరకు జనసందోహం నడుమ అంతిమయాత్ర జరిగింది. కుటుంబ సభ్యుల కోరిక మేరకు గురుప్రసాద్ భౌతికకాయాన్ని వైద్యవిద్యార్థుల పరిశోధన నిమిత్తం కొత్తగూడెం వైద్య కళాశాలకు అప్పగించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, మున్నా లక్ష్మీకుమారి, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, తాటి వెంకటేశ్వర్లు, పాకలపాటి పెద్దబ్బాయి, ప్రముఖ వైద్యులు రమేష్ బాబు, రామ్మోహనరావు, పట్టాభి, లాయర్స్ అసోసియేషన్ నాయకులు లక్కినేని సత్యనారాయణ, రాధాకృష్ణ, కోటం రాజు, ఎల్లంకి వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, జి వీరాస్వామి, వి మల్లికార్జున్ రావు, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, వి పూర్ణచందర్ రావు, కందుల భాస్కర్, భూక్యా దస్రు, గెద్దాడు నగేష్, కొమారి హన్మంతరావు, మునిగడప వెంకటేశ్వర్లు, రాహుల్, ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, కె రత్నకుమారి, సిపిఎం నాయకులు లిక్కి బాలరాజు వున్నారు.





# రైల్వే లైన్ సర్వేను రీ సర్వే చేయాలి

**ఖమ్మం మే 04, మహా:** గత రెండున్నరేళ్లుగా పాలేరు నియోజకవర్గ పరిధిలో పాపటపల్లి నుంచి జాన్ పహాడ్ వరకు, పాపటపల్లి నుంచి గద్వాల్ వెళ్ళే రైల్వే లైన్లు పాలేరు నియోజకవర్గంలో మార్కింగ్ చేసినందున 4 మండలాల ప్రజలు చాలా ఆందోళనకు గురైన విషయం విధితమే. ఖమ్మం ఎంపీ రామ సాయం రఘురామిరెడ్డి చొరవతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనతో కేంద్ర రైల్వే మంత్రితో పార్లమెంట్ లో మాట్లాడి రైల్వే లైన్ కు చెందిన ఎలైన్ మెంట్ ను మార్చాలని కోరడం జగిందని ఖమ్మం ఎంపీ రామ సహాయము రఘురాంరెడ్డి అన్నారు.. ఆదివారం సాయంత్రం ఖమ్మం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో సయ్యద్ సాదిక్ అలీ ఆధ్వర్యంలో రైల్వే లైనుకు చెందిన బాధిత రైతులతో ఆయన కాసేపు ముచ్చటించారు.. ఈసందర్భంగా పలు అంశాలను సయ్యద్ సాదిక్ అలి... ఎంపీ దృష్టికి తీసుకువెళ్లగా... రైల్వే లైన్ రీ సర్వే అలైన్మెంట్ అంశాలను పార్లమెంటులో రైల్వే మంత్రికి విన్నవించడం జరిగిందని త్వరలో రైతుల సమస్యలను పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు..ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ని కలిసిన వారిలో రైతులు ఉప్పల్ రావు, లెనిన్, యుగంధర్, పట్టాభి , పుచ్చకాయల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# నూతన వస్త్రాలంకరణ మహోత్సవానికి హాజరైన తల్లాడ మాజీ ఎంపీపీ..

**తల్లాడ, మే, 4( మహా):** నూతన వస్త్రాలంకరణ మహోత్సవం తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్టు గొడ్ల బాబురావు ఉమారాణిల కుమార్తె సృజన,నూతన వస్త్రాలంకరణ కార్యక్రమం వారి కుమారుడు నవదీప్ కు పంచకట్టు వేడుక ఆదివారం అన్నారుగూడెం గ్రామంలోని శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపంలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై వారిని అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఉన్నతమైన స్థితిలో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు తల్లాడ మండల మాజీ జెడ్పిటిసి దిరిశాల ప్రమీల,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,ఆ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దుగ్గిదేవర వెంకటలాల్,ఆ పార్టీ జోనల్ సభ్యులు దిరిశాల దాసురావు, నాయకులు మారెళ్ళ దేవేందర్,అసిస్టెంట్ ఇంజనీర్ ఎలక్ట్రిసిటీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇస్నపల్లి శ్రీనివాసరావు, ప్రముఖ దినపత్రిక రిపోర్టర్ పగిడిపల్లి వెంకటేశ్వరరావు,గోడ్ల వెంకటరత్నం, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# కొత్త మండల అధ్యక్షుల ఎంపిక

- ఖమ్మం జిల్లాలో పార్టీకి నూతన శక్తి
- ప్రజల సమస్యలపై కృషి చేయండి: నెల్లూరి
- కేంద్ర పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లండి

**ఖమ్మం, మే 4, మహా:** భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లాలో పలు మండలాలకు కొత్త అధ్యక్షులను నియమించింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు, నాయకులంతా పార్టీ సిద్ధాంతాల మేరకు పని చేయాలని, ప్రజల సమస్యలపై స్పందించి కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో భారతీయ జనతా పార్టీ పలు మండలాలకు కొత్త మండలాధ్యక్షులను నియమించింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ ౦ "నూతన నాయకులు పార్టీ విధానాలు, సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ప్రతి మండలంలో బీజేపీ బలపడేలా కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు. అలాగే, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు స్థానికంగా స్పందించాలన్నారు. "ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారుల దృష్టి ఆకర్షించాలి. అవసరమైతే ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలి" అని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని కోరారు. ఆయుష్మాన్ భారత్, ఉజ్వల యోజన, పిఎం కిసాన్ వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని తెలిపారు. "ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించాలి. ప్రజల నమ్మకాన్ని గెలవాలి. అందుబాటులో ఉండి సేవ చేయాలి" అని జిల్లా అధ్యక్షుడు అన్నారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షులుగా నియమితులైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త నాయకులతో బీజేపీ మరింత బలోపేతం అవుతుందన్న విశ్వాసం వ్యక్తమయ్యింది.



# ఉభయ జిల్లాల ప్రజావాణిని పార్లమెంట్‌లో వినిపిస్తున్నా

- ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి
- స్థానిక, రాష్ట్రస్థాయి సమస్యలపై లోక్ సభలో 60సార్లు ప్రస్తావించా
- కొత్తగుడెం ఎయిర్ పోర్టు, ధంసలాపురం అండర్ పాస్ అంశాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాను
- ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆస్పత్రి అభివృద్ధికి సహకరిస్తా..
- పులిగుండాల ఎకో టూరిజం పార్కు ఏర్పాటు కు కృషి చేశాం
- జర్నలిస్టులకు అండగా ఉంటానని అభయమిచ్చిన రామసహాయం
- ఖమ్మంలో పాత్రికేయుల ఆత్మీయ సమావేశం.. విజయవంతం

**ఖమ్మం - మహా:** ఉభయ జిల్లాల్లో విస్తరించి ఉన్న తన పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని ఎంఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ స్థాయి పాత్రికేయుల ఆత్మీయ సమావేశానికి హాజరై..జర్నలిస్టులతో ఆత్మీయంగా మాట్లాడుతూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడారు.

లి తమది మొదట్నుంచీ ప్రజలతో ముడిపడిన జీవితమని, మున్నేరు వరదల ప్రభావమప్పుడు కరుణగిరి, బొక్కల గడ్డ, జలగం నగర్, ఖమ్మం రూరల్ మండలాల్లోని గ్రామాల్లో విస్తృతంగా సహాయక చర్యలు చేపట్టానని, 50 సార్లకు పైగా కలెక్టర్ తో చర్చించానని గుర్తు చేశారు. ప్రజలకు నిత్యావసర సరుకులు, గ్యాస్ స్టవ్ లు, దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

## దంసలాపురం అండర్ పాస్ కోసం కృషి..

జిల్లా అభివృద్ధి లక్ష్యంగా జాతీయ రహదారులు, సర్వీస్ రోడ్లు, అండర్ పాసుల రూపకల్పనకు కృషి చేసినట్లు చెప్పారు. కేంద్ర రాష్ట్ర అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. ఇటీవలే పొన్నెకల్లు నుంచి దంసలాపురం వరకు సర్వీస్ రోడ్డు, అండర్ పాస్ మంజూరు చేయించినట్లు వివరించారు.

## రైల్వే లైన్ అలైన్‌మెంట్ మార్పించాం..

కొత్తగూడెం విమానాశ్రయానికి సంబంధించి పార్లమెంటులో 377 నిబంధన కింద మాట్లాడినట్లు తెలిపారు. కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో 8సార్లు బేటి అయ్యి కదలిక తీసుకొచ్చానని అన్నారు. ఎయిర్పోర్ట్ అథారిటీ నుంచి ప్రత్యేక బృందం వచ్చి.. 950 ఎకరాల సర్వే



చేసిందని వివరించారు. పాలేరు నియోజకవర్గంలోని అత్యంత ఖరీదైన భూముల్లోంచి రైల్వే లైన్ వెళ్తే.. రైతులు తీవ్రంగా నష్టపోవడంతో రైల్వే జీఎం, కేంద్ర రైల్వే శాఖ మంత్రిని పలు మార్లు కలిసి ప్రత్యామ్నాయంగా పాపటపల్లి వెన్నారం, వయా మన్నెగూడెం మరిపెడ రైల్వే లైను సూచించినట్లు తెలిపారు.

## పులి గుండాలలో ఎకో టూరిజం పార్క్ కోసం సీఎం దృష్టికి..

తల్లాడ రేంజ్ పరిధి కనక గిరి అడవుల్లో పులి గుండాల ఎకో టూరిజం పార్కు కోసం కృషి చేస్తున్నట్టు ఎంపీ తెలిపారు. జిల్లాకు సంబంధించి అనేక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

## జర్నలిస్టుల పాత్ర ఎనలేనిది..

తాను పోటీ చేసినప్పటి నుంచి... అఖండ విజయంలో, ఈరోజు వరకు ప్రజా సంబంధాలలో, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో.. మీడియా పాత్రికేయుల పాత్ర వినలేనిదని అన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, రైల్వే రాయితీ పాసుల గురించి పత్రికేయులు వివరించగా.. కచ్చితంగా తన వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో.. ఖమ్మం నగరం, నియోజకవర్గ పరిధిలోని మీడియా పాత్రికేయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఖమ్మంలో పర్యటించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం - మహా:** ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటించారు. అందులో భాగంగా ఆయన స్థానిక నాయకులతో కలసి పలు శుభకార్యాలకు హాజరు కావడం తో పాటుగా పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామం లో జరిగిన మండల పార్టీ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు మనవడు పంచకట్టు వేడుకకు హాజరై చిన్నారి టనిష్ ను ఆశీర్వదించారు అలానే ఖమ్మం నగరం లో ఓ ఫంక్షన్ హాల్ నందు జరిగిన కిలారి రాంబాబు, కనకమేడల సత్యనారాయణ మనవడు, కిలారి ఉదయ్, రమ్యకృష్ణ ల కుమారుడు కిలారి వేద విక్షిత్ పంచకట్టు వేడుకకు ఎంఎల్సీ తాతా మధుసూదన్ తో కలసి హాజరై చిన్నారి వేద విక్షిత్ ను ఆశీర్వదించారు అనంతరం గొల్లగూడెం రోడ్డు హనుమాన్ నగర్ లో వనమా రమాదేవి నూతన గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్నారు అలానే ఇటీవల మరణించిన యూటీఎఫ్ వ్యవస్థాపక సభ్యులు రావెల రాఘవయ్య నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా విద్యా రంగం లో ఆయన చేసిన సేవలను నామ గుర్తు చేసుకున్నారు. అక్కడ నుండి నెహ్రూ నగర్ కు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు కేవీ రత్నం నివాసానికి వెళ్లి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు. వారి నివాసానికి వచ్చిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ను కేవీ రత్నం పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, తాళ్లూరి జీవన్ కుమార్, కార్పొరేటర్లు నాగండ్ల కోటేశ్వరరావు, కమల, సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, నాయకులు పోట్ల ప్రసాద్, రావూరి శ్రీనివాసరావు, మొండితోక జయకర్, కనుమూరి వెంకటేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, కొఠారి రాఘవరావు, స్వామి, బాణాల వెంకటేశ్వర్లు, కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, గారపాటి సూర్యనారాయణ అనురాధ, మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, ముత్యాల వెంకట అప్పారావు, నంబూరు సత్యనారాయణ, దనాల శ్రీకాంత్, దనాల శ్రీను, వడ్డే లెనిన్ చౌదరి, గుడిపూడి సుధాకర్, తాళ్లూరు శ్రీనివాస్ చౌదరి, కొడకంటి ఆంజనేయులు, ముదిగొండ మీగడ శ్రీనివాస్ యాదవ్, దానియాకుల వీరాస్వామి,





పోట్ల రవి, పంది శ్రీను, భిక్షం, వెంకటేశ్వర్లు, నవీన్,తన్నీరు రవి, బత్తుల శ్రీనివాసరావు, వాకదాని కోటేశ్వరరావు, సుధాకర్ చారి చిత్తారు ఇందుమతి, బిఆర్ఎస్ యువజన నాయకులు పాల్వంచ రాజేష్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, షారూక్, రాజా మౌర్య చంద్ర తదితరులు పాల్గొన్నారు

## పూర్వం విద్య నాణ్యమైంది...

**కామేపల్లి మే 4 - మహా:** సమాజంలో పూర్వపు విద్య చాలా నాణ్యత ఉత్తమమైనదని కామేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వపు సిబ్బంది అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2008 -2009 పదవ తరగతి గత కృతుల వారు గత జ్ఞాపకాల నిమిత్తం పాఠశాల యందు సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాఠాలు వాతావరణం ప్రకృతి మమేకమై ఉందని అన్నారు, నాటి జీవన వైద్యం పాఠశాల పరిసరాల పరిస్థితులు గుర్తు చేసుకుంటే ఎంతో సంతోషకరమైన సందర్భాలు గుర్తొస్తాయని తెలిపారు, నేడు పరిస్థితులలో కంప్యూటీకరణ మానవాళికి ప్రమాదంగా మారే పరిస్థితి ఉందని అన్నారు భవిష్యత్ తరాలు అధ్యయనం విద్య పఠనం ద్వారానే మెదడు సక్రమంగా పనిచేస్తుందని ఆ విధానాన్ని అవలంబించాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక పరిశోధకం స్కాలర్ పూజల శివకృష్ణ, పాల్గొన్నారు

